క్లుప్తంగా

జప్తిశివునూర్‌లో గ్రామసభ


మాట్లాడుతున్న సర్పంచ్ షరీఫ్

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం జప్తిశివునూర్‌లో గ్రామసభ నిర్వహించారు. బుధవారం సర్పంచ్ షేక్ షరీఫ్ అధ్యక్షతన జరగ్గా, మహిళలు మాట్లాడుతూ గ్రామంలో కుక్కల బెడదను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ షరీఫ్ మాట్లాడుతూ కుక్కల బెడదను నివారించడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. వైస్ ఎంపీపీ సుజాత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. సమావేశంలో ఉపసర్పంచ్ రేణుక, వార్డు సభ్యులు స్వాతి, సాలమ్మ, సునిత, హైదర్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం


రథోత్సవంలో యువకులు

కొల్చారం(నర్సాపూర్): పైతరలో కొలువైన శ్రీ భ్రమరాంబమల్లికార్జునస్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని మంగళ హారతులతో స్వామివారి రథానికి ఆహ్వానం పలికారు. అనంతరం గ్రామంలో హోలీ వేడుకలు నిర్వహించారు.

స్వయంపాలన దినోత్సవం


స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు

కొల్చారం(నర్సాపూర్): మండలపరిధిలోని రంగంపేట ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏడవతరగతి విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా సఫా, డీఈఓగా వైష్ణవి, ఎంఈఓగా వరుణ్, పీఈటీగా వంశీ, శంకర్ వ్యవహరించారు.

మహిళా సమైఖ్యకు ఉత్తమ అవార్డు


అవార్డు అందుకుంటున్న కృష్ణవేణి

మనోహరాబాద్(తూప్రాన్): జిల్లాలో ఉత్తమ మహిళా సమైఖ్య మండలంగా మనోహరాబాద్ ఎంపికైనట్టు ఐకేపీ ఏపీఎం పెంటాగౌడ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మనోహరాబాద్ మండల సమైఖ్య సంఘం, ఉత్తమ సీసీగా కృష్ణవేణి, ఉత్తమ వీఓగా రామాయపల్లికి చెందిన విజయలక్ష్మి, మండల సమైఖ్య అధ్యక్షురాలు అనిత, శ్రీనిధి మహిళా బ్యాంకులోన్ విభాగంలో జిల్లాలో మొదటిస్థానం రావడంతో లత, కార్యదర్శి స్వప్నలకు ప్రత్యేక అవార్డులతో కలెక్టర్ రాజార్షిషా, అదనపు కలెక్టర్ రమేష్, డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు సన్మానించారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు విరాళం



శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు శివ్వంపేట మాజీసర్పంచ్ స్రవంతినవీన్‌గుప్తా రూ.25 వేలు విరాళం ఇచ్చారు. బుధవారం ఆ మొత్తాన్ని నిర్వాహకులకు అందజేశారు. గ్రామయువకులు శివాజీ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రవిగౌడ్, గణేష్, శ్రీనివాస్, నర్సింలు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి కొడుపాకలో క్రీడోత్సవాలు

పాపన్నపేట(మెదక్): ఈ నెల 11వ తేదీ నుంచి కొడుపాకలో మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, డ్యాన్స్ పోటీలు ఉంటాయని స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. పోటీలను మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ప్రారంభిస్తారన్నారు. ఈ పోటీల్లో విజేతతకు మొదటి బహుమతి రూ.8 వేలు, ద్వితీయ రూ.5 వేలు, తృతీయ రూ.3 వేలు అందజేసామన్నారు.

పిల్లలను సమానంగా పెంచాలి

రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి


నర్సాపూర్: మహిళా సంఘాల ప్రతినిధులకు చెక్కు అందజేస్తున్న సునీతారెడ్డి, మదన్‌రెడ్డి తదితరులు

నర్సాపూర్: ఆడ, మగ అనే తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి తల్లిదండ్రులకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం బుధవారం సాయికృష్ణ ఫంక్షన్ హాలులో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలు, మగ పిల్లలు అనే భేదాభిప్రాయాలు చూపవద్దని, మహిళలను గౌరవించాలనే విషయం ఎవరికివారు తమ పిల్లలకు నేర్పించాలన్నారు. సీఎం కేసీఆర్ మహిళల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అందులో భాగంగా మహిళ దినోత్సవం రోజున మహిళల ఆరోగ్యానికి మహిళ ఆరోగ్య క్లినిక్లు ప్రారంభించడం, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఉదేశంతో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధించేందుకు సీఎం కేసీఆర్‌ను మహిళలు ఆశీర్వదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని కష్టాలు కలిగించినా సీఎం కేసీఆర్ వెనుకడుగు వేయకుండా లక్ష్యం దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు రూ.11 కోట్ల 92లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మిక బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఆత్మ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఆయా మండలాలకు చెందిన శేఖర్, అశోక్‌గౌడ్, శ్రీధర్‌గుప్తా, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ఐకేపీ ప్రాజెక్టు డైరెక్టర్ భీమయ్య, డీపీఎంలు ప్రకాష్, కెనడి, ఏపీఎం గౌరిశంకర్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ మార్టిన్‌లూథర్ పాల్గొన్నారు. ఆయా మండలాలకు చెందిన కొన్ని మహిళ సంఘాల సభ్యులకు మదన్‌రెడ్డి, సునీతారెడ్డిలు వడ్డీ లేని రుణాల చెక్కులు అందచేశారు. అనంతరం సునీతారెడ్డిని మదన్‌రెడ్డి సన్మానించారు.

మున్సిపల్ సిబ్బందికి సన్మానం


పారిశుధ్య సిబ్బందికి కిట్‌లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజశేఖరరెడ్డి

రామాయంపేట(మెదక్): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రామాయంపేటలో మహిళా దినోత్సవం జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజశేఖరరెడ్డి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. వారికి పరిశుభ్రత కిట్లు అందజేశారు.

ప్రతీ మహిళ ఆరోగ్యంగా ఉండాలనేదే కేసీఆర్ ఆకాంక్ష

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ స్వరూప, చిత్రంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): రాష్ట్రంలో ప్రతీ మహిళ ఆరోగ్యంగా ఉండాలనేదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వెల్దుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్య మహిళా పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆస్పత్రిలో మహిళల కోసం ప్రత్యేక పరీక్షలు చేసి మందులు, వైద్యం ఉచితంగా అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రమేశ్‌గౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, మండల వైద్యాధికారి డా.శిరీష, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఆత్మకమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ముక్తాబాయి తదితరులు పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో...

అల్లాదుర్గం(మెదక్): కేజీబీవీ విద్యాలయంలో నాన్ టీచింగ్ సిబ్బందిని విద్యాలయ ప్రత్యేక అధికారిణి జ్యోతి సన్మానించారు.

మహిళాభివృద్ధే కేసీఆర్ లక్ష్యం


మహిళా ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బందితో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ , కలెక్టర్ రాజర్షిషా

అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

టేక్మాల్(మెదక్): మహిళలు అన్నిరంగాల్లో ముందుండి అభివృద్ధి చెందడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మహిళా ఆరోగ్యక్లినిక్‌ను కలెక్టర్ రాజార్షిషాతో కలిసి ప్రారంభించారు. వైద్య సిబ్బందితో కలిసి పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మహిళలను వంటింటికి, ఓటు బ్యాంకుగానే చూశారన్నారు. పావలా వడ్డీ రుణాలతో మొదలుకొని, ప్రతిమహిళ వ్యక్తిగతంగా ఆర్థికంగా ఎదగడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం: కలెక్టర్ రాజర్షిషా

ప్రతి మహిళకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం మహిళాఆరోగ్య క్లినిక్‌లను ఏర్పాటు చేసిందని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మహిళలకు సంబంధించిన 57 రకాల రోగాలను గుర్తించేందుకు, ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వైద్యసిబ్బంది రోగులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, అందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే, కలెక్టర్ ఆస్పత్రి ఆవరణ పూర్తిగా కలియతిరిగారు. ఔట్‌పేషట్స్, డెలవరీల వివరాలు, పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చందునాయక్, మండల ప్రత్యేకాధికారి జమ్లానాయక్, ఎంపీపీ స్వప్నరవి, సర్పంచ్ నాయికోటి సుప్రజాభాస్కర్, డాక్టర్లు శాలిని, కృతిక, ఎంపీడీఓ భారతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి, పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్‌అధ్యక్షుడు భక్తుల వీరప్ప, విక్రమ్‌గౌడ్, శ్వేతరెడ్డి, స్రవంతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మహిళాదినోత్సవం ఘనంగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొని కేక్ కట్‌చేశారు.


ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

చేగుంటలో...

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మహిళ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఇబ్రహీంపూర్‌లో ఎంపీటీసీ భాగ్యలక్ష్మితో పాటు ఉపసర్పంచ్ సిద్దలక్ష్మిలను గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. చందాయిపేటలో సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్ ఆధ్వర్యంలో 101 మొక్కలు నాటారు.


చందాయిపేటలో మొక్కలు నాటుతున్న సర్పంచ్, వార్డు సభ్యులు

చిలప్‌చెడ్‌లో...

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలపరిధిలోని అత్తారం గ్రామంలో సర్పంచ్ జక్కపల్లి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ వినోద దుర్గారెడ్డి, మెదక్ జిల్లా డీడబ్ల్యూఓ బ్రహ్మాజీ, నర్సాపూర్ సీడీపీఓ హేమ భార్గవి, డాక్టర్ మాధవి తదితరులు హాజరయ్యారు.

నిజాంపేటలో...

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో వివిధ కార్యాలయాల్లో పనిచేసే మహిళలను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మండల వ్యవసాయ కార్యాలయంలో మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సతీష్, పాఠశాల హెచ్‌ఎం ప్రభాకర్,, ఏఈఓలు శ్రీలత, కావేరి, ఉపాధ్యాయులు వినోద్, పావని, చైతన్య, శ్వేత, స్వరూప, రాజు తదితరులు పాల్గొన్నారు.


నిజాంపేటలో ఏఈఓలను సన్మానిస్తున్న వ్యవసాయ అధికారి సతీష్

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

శివ్వంపేట(నర్సాపూర్): రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం శివ్వంపేట పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. పీహెచ్‌సీలో నెలకొన్న పలు సమస్యల గురించి ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయనిర్మల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీకోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


శివ్వంపేట:ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సునీతారెడ్డి, మదన్‌రెడ్డి

వెల్దుర్తిలో...

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రమైన వెల్దుర్తిలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో అనుకున్నది సాధిస్తారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, మండల వైద్యాధికారి డా.శిరీష జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మి, భూమయ్య ఆత్మకమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సునీతారెడ్డికి సన్మానం


సునీతాలక్ష్మారెడ్డికి స్వీట్ తినిపిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో మహిళా దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిని శివ్వంపేట ఎంపీటీసీమాజీ సభ్యురాలు వీరమణి సన్మాంచారు. మహిళా సిబ్బందిని తహసిల్దార్ శ్రీనివాస్‌చారి సన్మానించారు. శివ్వంపేటలో మహిళా పారిశుధ్య సిబ్బందితో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ కేక్ కట్ చేయించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో...



నర్సాపూర్: లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బుచ్చేష్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయా వర్గాలకు చెందిన మహిళలు స్వరూప, అన్నపూర్ణ, మంజుల, రాణి, సుధా, అనురాధ, నాగలక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు కొండ శ్రీకాంత్, జైపాల్ పాల్గొన్నారు.

తూప్రాన్‌లో..

తూప్రాన్: మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ అధ్యక్షతన మహిళాదినోత్సవం జరిగింది. మహిళా గ్రూపులకు రూ.1.20 కోట్ల రూపాయల పావులా వడ్డీ రుణాల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మోహన్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు. మాల్కాపూర్‌లో ట్రైనీ ఐఏఎస్ అధికారులు ప్రజా ప్రతినిధులతో పాటు పంచాయతీ కార్మికులను సన్మానించారు.


తూపాన్: మల్కాపూర్‌లో మహిళలను సన్మానిస్తున్న ట్రైనీ ఐఏఎస్ అధికారులు

మహిళలకు అండగా ప్రభుత్వం

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత


మహిళలకు రుణపత్రాలను అందజేస్తున్న హేమలతాశేఖర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, తదితరులు

మనోహరాబాద్(తూప్రాన్): మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతున్నారని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం వారికి అండగా ఉందని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతశేఖర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్డీ లేని రుణాల అందజేత కార్యక్రమంలో రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనోహరాబాద్ మండలంలోని 469 గ్రూపులకు కోటిన్నర రూపాయల మాఫీ వడ్డీ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీతరవి, మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్ మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ లత, సర్పంచ్‌లు నత్తి మల్లేష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సన్మానం

జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ హేమలతశేఖర్‌గౌడ్, ఎంపీపీ పురం నవనీతరవి, ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్‌లను పలువురు శాలువాలతో సన్మానించారు.

ప్రతీ ఆడబిడ్డకు రూ.2116


కమలాపూర్‌లో నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దంపతులు

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా 26మందికి పంపిణీ

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కమలాపూర్‌లో పుట్టిన ప్రతీ ఆడపిల్లకు రూ.2116లను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి–జయశ్రీ దంపతులు అందజేశారు. గ్రామసర్పంచ్ కుంట్ల రాములు 26 మందికి నగదు ఇవ్వడం అభినందనీయమని భూపాల్ రెడ్డి అన్నారు. అనంతరం మక్తలక్ష్మాపూర్‌లో జరిగిన బీరప్ప కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యుడు విజయరామరాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మురళీపంతులు, వైస్‌ఎంపీపీ లక్ష్మీరమేష్, రైతుబంధు అధ్యక్షుడు సురేష్‌గౌడ్ స్వప్నరాజేష్, వీణసుభాష్‌గౌడ్ పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ, ఉపాధి కల్పించాలి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

నర్సాపూర్: రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించి, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం, ఎన్నికలు రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలు గుర్తుకొస్తారని ఆయన విమర్శించారు. మహిళలపై ఇటీవల అఘాయిత్యాలు పెరిగాయని, రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అంటున్నారే తప్ప మహిళలకు సరైన రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. పలురంగాల్లో పనిచేస్తున్న మహిళాఉద్యోగులకు కనీస వేతనాలు లేవన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి మహిళాకార్మికులు స్థానికంగా ఉపాధి లేనందున ఇతర నియోజకవర్గాల్లోని కంపెనీలకు వెళుతున్నారని, స్థానికంగా ఉపాధి కల్పించేందుకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ రాజేందర్, బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌లు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం


కాగజ్ మద్దూర్‌లో నిర్మించిన నూతన ఆలయం

నర్సాపూర్ రూరల్: మండలంలోని కాగజ్ మద్దూర్‌లో నిర్మించిన భ్రమరాంబిక మల్లికార్జునస్వామి, నల్లపోచమ్మ ఆలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు మహోత్సవాలు జరుగుతాయని సర్పంచ్ శివకుమార్, గ్రామస్తులు తెలిపారు. మొదటిరోజు బుధవారం స్వామివారు, అమ్మవార్ల విగ్రహాలను ఊరేగించారు. మూడు రోజుల పాటు నిత్యాన్నదానం, భజన పాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



టేక్మాల్(మెదక్): మండల కేంద్రమైన టేక్మాల్ షాహెదల్లా దర్గాలో బుధవారం అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ముందుగా దర్గా పీఠాధిపతి సయ్యద్ నూరల్లా ఖాద్రీ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు.

◆ నట్టల నివారణ మందుల పంపిణీ

చేగుంట(తూప్రాన్): మండలపరిధిలోని కరీంనగర్ గ్రామంలో బుధవారం జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహిపాల్, ఉపసర్పంచ్ యాదగిరి, డాక్టర్ శ్రీనివాస్, రామకృష్ణ, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ కొల్చారానికి డిప్యూటేషన్‌పై టేక్మాల్ డాక్టర్

టేక్మాల్(మెదక్): టేక్మాల్ పీహెచ్‌సీ డాక్టర్ కృతిక కొల్చారం ప్రభుత్వ ఆస్పత్రికి డిప్యూటేషన్‌పై బుధవారం బదిలీ అయ్యారు. కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి చందునాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ కృతిక గురువారం రిలీవ్ కానున్నారు.

◆ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

నర్సాపూర్: వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి చేరాలని వైపర్ ఫార్మసీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం ఫార్మసీ కాలేజీలో ఉమెన్స్‌డే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు ముందుకెళుతున్నారన్నారు. హెచ్‌ఓడీలు వనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

◆ ప్రభుత్వసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ హన్మంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు యాదగౌడ్, కల్లూరి వెంకటేష్, వీరేష్, మహేందర్‌రెడ్డి, బిక్షపతి, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

◆ జాతీయ సైన్స్ దినోత్సవం

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని వివేకానంద విద్యాలయంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామ్‌కుమార్, రవీందర్, సైన్స్ ఉపాధ్యాయులు రాంప్రసాద్, సతీష్, అరుణాదేవి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

◆ పేదలను ఆదుకుంటా

శివ్వంపేట(నర్సాపూర్): ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ఆదుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తానని జెడ్పీటీసీ సభ్యుడు పబ్బ మహేష్‌గుప్తా అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన బాలమ్మ, తౌర్య తండాకు చెందిన చంప్లీ అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాలను పరామర్శి రూ.5 వేల చొప్పున నగదు, నిత్యావసర సరుకులు ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన పద్మ అనార్యోగంతో ఇబ్బంది పడుతుంటే చికిత్స నిమిత్తం రూ.5 వేలు అందజేశారు. చెండి గ్రామానికి చెందిన గూడెపు సుశీల మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల నగదు అందజేశారు.నర్సమ్మ, పోచమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా రూ. 5 వేల చొప్పున నగదు, నిత్యావసర సరుకులు ఇచ్చారు.

◆ పాఠశాలకు టీవీ, సౌండ్ సిస్టం బహూకరణ



చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని భాగిరథపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ రూ.50 వేల విలువైన టీవీ, సౌండ్ సిస్టమ్‌ను బహూకరించింది. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. సర్పంచ్ దయానంద్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, ఎంఈఓ యాదగిరి, నోడల్ అధికారి విశ్వనాథం, హెచ్ఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.